జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 21 ఏప్రిల్ 2026 పేజీలు : 14



2 లో..

ఘనంగా బసవేశ్వరుడి జయంతి 893 వ వేడుకలు

# ప్రతి గృహ యజమాని జనగణన అధికారులకు సహకరించాలి

గృహంపై గుర్తులు లేదా సంఖ్యలు వేయడానికి అనుమతించాలి

జనగణన సమయంలో అధికారులు ప్రజల సమాచారం తీసుకోవచ్చు

ప్రతి పౌరుడు తనకు తెలిసిన మేరకు సరైన సమాచారం ఇవ్వడం చట్టబద్ధ బాధ్యత

మహిళల వ్యక్తిగత వివరాల విషయంలో గౌరవం కాపాడబడుతుంది

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్



**నల్గొండ ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

భారత జనగణన --2027 నిర్వహణకు సంబంధించి ప్రజల సహకారం కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగణన చట్టం, 1948 మరియు జనగణన నియమాలు, ...మిగతా 2లో

2 లో..



## ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు

సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలి

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

# రబీ ధాన్యం కొనుగోలును మరింత వేగవంతం





## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**హాలియా,ఏప్రిల్20(ప్రజా జ్యోతి)**

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.సోమవారం అంగన్వాడి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా లభిస్తుందని అన్నారు. అంగన్వాడీ ద్వారా అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు.సిడిపిఓ విజయలక్ష్మి మాటాడుతూ గర్భిణులు బాలింతలు రక్తహీనతను నివారించేందుకు పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి,ఫరీదా,ఆరోగ్య సిబ్బంది కనకదుర్గ,వెంకటేశ్వర్లు, టీచర్లు,మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా బసవేశ్వరుడి జయంతి 893 వ వేడుకలు

**బసవేశ్వరున్ని స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై .ఆశోక్ రెడ్డి**



**నల్గొండ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

బసవేశ్వరున్ని స్ఫూర్తి గా తీసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై .ఆశోక్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 893 వ బసవేశ్వరుడి జయంతి కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి పాల్గొని బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బసవేశ్వరుడు సమాజంలో సమానత్వం, న్యాయం, నీతి కోసం చేసిన సేవలు అపారమని, ఆయన బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి సంజీవయ్య, ఏవో మోతిలాల్, జిల్లా వీర శైవ లింగాయత్,లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు పొగాకు నాగరాజు వరప్రసాద్, కోటి ధరమ్, శెట్టి పరమేష్. కోయిలకొండ అరుణ, లింగప్ప, వినయ్ కుమార్,నాగరాజు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి గృహ యజమాని జనగణన అధికారులకు సహకరించాలి

**గృహంపై గుర్తులు లేదా సంఖ్యలు వేయడానికి అనుమతించాలి**

**జనగణన సమయంలో అధికారులు ప్రజల సమాచారం తీసుకోవచ్చు**

**ప్రతి పౌరుడు తనకు తెలిసిన మేరకు సరైన సమాచారం ఇవ్వడం చట్టబద్ధ బాధ్యత**

**మహిళల వ్యక్తిగత వివరాల విషయంలో గౌరవం కాపాడబడుతుంది**

**జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**

(మొదటి పేజీ తరువాయి)

1990 ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, జనగణన దేశంలోని గ్రామాలు మరియు పట్టణాల స్థాయిలో గృహ పరిస్థితులు, జనాభా, విద్య, మతం, ఉపాధి, వలసలు, జనన రేటు వంటి ముఖ్యమైన సమాచారాన్ని సేకరించే ప్రధాన ప్రక్రియని ఈ డేటా ప్రభుత్వ విధానాల రూపకల్పన, అభివృద్ధి కార్యక్రమాలు, నియోజకవర్గాల పునర్విభజన మరియు రిజర్వేషన్లకు ఉపయోగపడుతుందని అన్నారు. జనగణన సమయంలో అధికారులు ప్రజలను ప్రశ్నలు అడగవచ్చని, ప్రతి పౌరుడు తనకు తెలిసిన మేరకు సరైన సమాచారం ఇవ్వడం చట్టబద్ధ బాధ్యత అని, మహిళల వ్యక్తిగత వివరాల విషయంలో గౌరవం కాపాడబడుతుందని తెలిపారు. ప్రతి గృహ యజమాని జనగణన అధికారులకు సహకరించి, గృహంపై గుర్తులు లేదా సంఖ్యలు వేయడానికి అనుమతించాలని...... అధికారులిచ్చే ఫారాన్ని పూర్తి చేసి, నిజమైన వివరాలతో సమర్పించాలని కోరారు. జనగణన పనిలో అంతరాయం కల్పించడం, తప్పుడు సమాచారం ఇవ్వడం, అధికారులకు ప్రవేశం నిరాకరించడం వంటి చర్యలు చట్టపరంగా శిక్షార్హం అవుతుందని ఇందుకు జరిమానా లేదా జైలు శిక్ష విధించబడుతుందని కలెక్టర్ తెలిపారు. జనగణన ద్వారా సేకరించిన వ్యక్తిగత సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందను మరియు ఎటువంటి కోర్టులో సాక్ష్యంగా ఉపయోగించబడదని, అందువల్ల ప్రజలందరూ జనగణన కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# రబీ ధాన్యం కొనుగోలును మరింత వేగవంతం

**కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ల వేగవంతం తో పాటు, రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్ కూడా వేగవంతం చేసేందుకు చర్యలు**

**మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలను పర్యవేక్షించాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**






నల్గొండ ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి): రబీ ధాన్యం కొనుగోలును మరింత వేగవంతం చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ల వేగవంతం తో పాటు, రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్ కూడా వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తనతో పాటు, అదనపు కలెక్టర్ తహసిల్దార్లు, సీనియర్ అధికారులు కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను సందర్శించి ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపించడం, రైస్ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఆన్ లోడ్ చేసుకునే విధంగా ప్రత్యక్షంగా మిల్లులకు వెళ్లి పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆయా మిల్లుల వద్ద కేటాయించిన లారీలు, ధాన్యం అన్లోడ్ చేసుకున్న లారీలు, ధాన్యాన్ని అన్లోడ్ చేసేందుకు ఆగి ఉన్న లారీల వివరాలు అన్నింటిని తాసిల్దార్లు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేస్తున్నారని, ఎక్కడ లారీలు ఆగకుండా వెంటనే అన్లోడ్ చేసే విధంగా, అలాగే కొనుగోలు కేంద్రాల నుండి కూడా ఎలాంటి జాప్యం లేకుండా దాన్యం మిల్లులకు పంపించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీటితోపాటు, ఆయా మిల్లుల వద్ద కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్య లేకుండా హమాలీలతో కూడా మాట్లాడడం జరుగుతున్నదని, అన్ని కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎవ్వరు వడదెబ్బకు గురికాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను తహసిల్దార్లు పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం కొండమల్లేపల్లి తహసిల్దార్ మండలంలోని గుమ్మడవెల్లి లో ఉన్న శ్రీ లక్ష్మీ రైస్ మిల్లును, తిప్పర్తి తహసిల్దారు అని శెట్టి దుప్పలపల్లి లో ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్లును, ఆమనగల్ ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దారు సందర్శించి ధాన్యం కొనుగోలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా నార్కెట్పల్లి తహసిల్దార్ బ్రాహ్మణ వెల్లేముల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా మిల్లుల వద్ద ధాన్యాన్ని తీసుకువచ్చిన లారీలు, అన్లోడింగ్ చేసిన లారీలు, ఆగి ఉన్న లారీల వివరాలు, వీటిని ఎప్పటికప్పుడు తనకు నివేదిక రూపంలో అందజేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలను పర్యవేక్షించాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడ అనవసరంగా కొనుగోలు నిలిచిపోవడం, లేదా లారీలు లేకుండా లోడింగ్ కాకపోవడం, మిల్లల వద్ద లారీలు అన్లోడింగ్ కోసం ఆగి ఉండటం వంటివి జరగకూడదని ఆయన స్పష్టం చేశారు.

# ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు



**సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలి**

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):**

బసవేశ్వరుడి ఆశయాలను అనుసరించి సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా శ్రీబసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరై బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో సమాజంలో ఉన్న కుల వ్యవస్థ, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం, న్యాయం, ధర్మం వంటి విలువలను ప్రచారం చేసిన మహనీయుడని కొనియాడారు.నేటి సమాజంలో చదువు గొప్పతనాన్ని గుర్తించి ప్రజల్లోకి చదువు తీసుకెళ్లాలన్న ఆలోచనతో పాటల, రచనల ద్వారా చైతన్యం కలిగించారన్నారు.ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. వీరశైవ లింగాయత్ లింగ బలిజ కమ్యూనిటీ కోసం అవసరమైన భూమిని కేటాయించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మనుషులంతా ఒక్కటేనని, కులాలు, ఉపకులాలు లేవన్న మహాత్మా బసవేశ్వరుని సందేశం ఆచరణీయమని అన్నారు.ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి నరసింహ, తహసీల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, టీఎన్జీవోస్ జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మున్సిపల్ కౌన్సిలర్లు, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడు వల్లెం శేఖర్, గౌరవ అధ్యక్షులు వల్లెం ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సంకురిశెట్టి పరమేష్, మహిళా అధ్యక్షురాలు సుర సోమేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలే భవిష్యత్‌కు బాటలు



ఆలేరు, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం అమ్మనబోలు గ్రామంలోని ఉన్నత, ప్రాథమిక, అంగన్వాడీ పాఠశాలలు సంయుక్తంగా "బడిబాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సమ్మ, ఉపసర్పంచ్ కృష్ణ, ఎ ఎ పీ సీ చైర్ పర్సన్ భార్గవి మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలను ప్రైవేట్ పాఠశాలలు లేదా హాస్టళ్లకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా అన్ని సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. డిజిటల్ తరగతుల నిర్వహణ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత మధ్యాహ్న భోజనం, గుడ్డు, రాగి జావ, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్ , షూలు వంటి సదుపాయాలు అందుతున్నాయని తెలిపారు. గ్రామంలోని ప్రతి బాలబాలిక ప్రభుత్వ పాఠశాలలో చేరి విద్యాభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉభయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రావు, సోమయ్య, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రామాలయం నిర్మాణంకు శంకుస్థాపన

మర్రిగూడ, ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి ):మర్రిగూడ మండల కేంద్రంలో సోమవారం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పశువుసంపదలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని మర్రిగూడ సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్ శ్రీరామ మందిరం శంకుస్థాపన చేశారు. అర్చకులు వారిచే ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించి,ఘనంగా నూతన రామాలయం నిర్మాణ శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుమ్మకొండ విఠల్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**నల్గొండ ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా అధికారులను ఆదేశించారు.







ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై ఆయన సమీక్షిస్తూ ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు పెండింగ్లో ఉంచవద్దని, ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, దానివల్ల ఫిర్యాదుదారుకు మేలు కలుగుతుందని అన్నారు. ఈ నెల 28న రాష్ట్ర సమాచార హక్కు (ఆర్ టీ ఐ) కమిషనర్లు జిల్లా కేంద్రానికి రానున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు (పి యల్ ఓ లు), అప్పీలేట్ అథారిటీ అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులకు ఆర్టీఐ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నారని, ఈ సందర్భంగా ఆర్టీఐ చట్టం అమలు విధానం, దరఖాస్తుల నిర్వహణ, సమాధానాల ప్రక్రియపై సమగ్రంగా వివరణ ఇవ్వనున్నారుని తెలిపారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని, ముఖ్యంగా సెక్షన్ 4(1)(బి) కింద వెల్లడించాల్సిన సమాచారాన్ని ముందుగానే నవీకరించి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రస్తుత సంవత్సరంలో వచ్చిన ఆర్టీఐ దరఖాస్తుల వివరాలను నమోదు చేయాలని, లేనిపక్షంలో 'నిల్'గా నమోదు చేయాలని స్పష్టం చేశారు. మధ్యాహ్నం సమయంలో కమిషనర్లు పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించనున్నారని,కోర్టు కేసులు, విచారణలో ఉన్న అంశాలపై పూర్తి వివరాలతో ఫైళ్లు సిద్ధం చేసి పంపాలని, సంబంధిత పిటిషన్లను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి 104 ఫిర్యాదులు రాగా, రెవిన్యూశాఖకు 70, తక్కిన శాఖలకు 34 వచ్చాయి. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు హాజరయ్యారు.

# సుధాకర్ రెడ్డి కి నివాళు లర్పించిన మాజీ సీఎల్పీ నేత

**హాలియా,ఏప్రిల్20(ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని కొరివిని గూడెం గ్రామానికి చెందిన దివంగత పసునూరు సుధాకర్ రెడ్డి ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సోమవారం కుటుంబ సభ్యులు నిర్వహించిన నెల రోజుల కార్యక్రమానికి జానారెడ్డి హాజరై సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరమార్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,దేప తిరుపతి రెడ్డి, సర్పంచ్ పేర్ల సుమతి రవి, గార్లపాటి పండిత్ రెడ్డి,యాదగిరి రెడ్డి,సదాశివరెడ్డి,వెంకట నరసింహారెడ్డి,రమణారెడ్డి,గుర్రం అమరేందర్ రెడ్డి,నకిరేకంటి సైదులు,నరసింహ,లక్ష్మణ్, మంగయ్య,అంజి,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# చిన్నారి చిరునవ్వుల్లో రేపటి భారత్ వెలుగులు

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీ ముక్తాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం--2 లో జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం హృదయాలను హత్తుకునేలా, ఆనందంతో నిండిన వేడుకగా నిలిచింది. చిన్నారుల చిరునవ్వుల్లో ఆశలు కనిపించగా, తల్లిదండ్రుల కళ్లలో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమానికి రెండో వార్డు కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. గర్భిణీలు, బాలింతలు మరియు తల్లులు కూడా పాల్గొని ఈ వేడుకకు మరింత ఆత్మీయతను తీసుకువచ్చారు. అంగన్వాడి టీచర్లు కొండమడుగు హేమలత మరియు సువర్ణ తమ ప్రేమ, శ్రద్ధతో పిల్లలను తీర్చిదిద్దుతూ ఈ కార్యక్రమాన్ని ఎంతో హృదయపూర్వకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి భావోద్వేగంగా మాట్లాడుతూ, "ఈ చిన్నారులలోనే రేపటి భారతదేశం ఉంది. వారి చిన్న చిన్న అడుగులు రేపటి పెద్ద విజయాలకు నాంది. ప్రతి తల్లి కళ్లలోని కలలు, ప్రతి బిడ్డ హృదయంలోని ఆశలు నెరవేరేలా మనమంతా కలిసి కృషి చేయాలి" అన్నారు. అలాగే చిన్నారులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

### ఓటరు జాబితా సవరణలో, మ్యాపింగ్ ను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి

### జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్






నల్గొండ ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా మ్యాపింగ్‌ను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ జరిగిన అనంతరం అధికారులతో మాట్లాడుతూ.... ప్రస్తుతం జిల్లాల్లో అర్బన్ ప్రాంతాల్లో 59 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 79 శాతం పురోగతి నమోదైందన్నారు. బీఎల్‌వోలను ఉపయోగించి డోర్ టు డోర్ సర్వే నిర్వహిస్తున్నామని, సూపర్వైజర్లు సిబ్బందితో సమన్వయం చేస్తూ పనిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలలో జవాన్ల సహకారం తీసుకుంటూ, కాలనీలలో అధ్యక్షుల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ ఎస్ఐఆర్ పూర్తి




చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇంకా వెనుకబడిన (వీక్) ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక ప్రణాళికలతో పని వేగవంతం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి, మే 9లోపు ఈ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేశారు.ఒడిశా రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించి 90--95 శాతం విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొంటూ, అదే స్థాయిలో తెలంగాణలో కూడా పూర్తి చేయాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియ అత్యంత కీలకమని, పోలింగ్ స్టేషన్ వారీగా బీఎల్‌వోలు, సూపర్వైజర్లు విస్తృతంగా ఫీల్డ్ విజిట్లు చేయాలని, ఆదేశించారు.మే 9 నుంచి సెన్సస్ ప్రక్రియ ప్రారంభం కానున్నందున, ముందుగానే ఎస్ఐఆర్ పూర్తి చేసి తదుపరి కార్యక్రమాలకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే లక్ష్యం సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నీట్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### పరీక్ష సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి



నల్గొండ ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి): నీట్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మే 3 న నిర్వహించే నీట్ పరీక్ష పై అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి తప్పులు దొర్లకుండా పక్కాగా ప్రణాళికలు అమలు చేయాలని ఆదేశించారు. మే 3న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, జిల్లాలో మొత్తం 2,318 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఎన్‌జీ కాలేజ్, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అభ్యర్థులు పరీక్షకు ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు మాత్రమే పరీక్ష కేంద్రాలకు అనుమతి కల్పిస్తామని తెలిపారు. అభ్యర్థుల సౌకర్యార్థం కేంద్రాల వద్ద తాగునీరు, మూత్రశాలలు (వాష్‌రూమ్స్) పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి రమేష్, నీట్ పరీక్ష జిల్లా కోఆర్డినేటర్ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సెంటర్ సూపర్డెంట్లు, విద్యాశాఖ మున్సిపల్ కమిషనర్ వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



# రైతులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

ఆలేరు ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మార్కెట్ యార్డులో



సోమవారం రైతులకు హమాలీలకు ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని 200 మజ్జిగ ప్యాకెట్లను మార్కెట్ కార్యదర్శి పద్మజ, వడ్ల కొనుగోలు నిర్వాహకులు వస్పరి స్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉన్నందున చేసే పనులు తొందరగా చేసి ముగించుకొని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు

# టి యు డబ్ల్యూ జే ఎచ్ 143 జిల్లా అధ్యక్షులు రామకృష్ణ జన్మదిన వేడుకలు

ఆలేరు ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో టి యు డబ్ల్యూ జే హెచ్ 143 జిల్లా అధ్యక్షులు దూడక రామకృష్ణ



జన్మదిన వేడుకలను ఆలేరు పట్టణం లో రహదారి బంగ్లాలో సోమవారం టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్రేషన్ కమిటీ మెంబర్ బూడిద శ్రీహరి, పాత్రికేయులు ఎర్ర జాన్సన్, కుర్షిత్ పాషా, సిరిగిరి స్వామి, గుండు మహేందర్, కూల సిదులు, హానుమకొండ ఉపేంద్ర చారి, సాయిరాం ,శేఖర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎజాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణంరాజు, భాస్కర్ తదితరు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే స్వచ్ఛ హాలియా సాధ్యం...

హాలియా,ఏప్రిల్20(ప్రజా జ్యోతి)

పచ్చదనముతో కూడిన ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి సోమవారం జాతీయ రహదారి వెంబడి చేపడుతున్న పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ప్రతిరోజు మున్సిపాలిటీ పరిధిలో స్లీపింగ్ కార్యక్రమాలు తప్పకుండా నిర్వహించాలని విధిగా చెత్త సేకరణ జరగాలని సూచించారు. ప్రతి ఇంటి వారు తమ గృహ వ్యర్థాలను వీధుల్లో ఖాళీ స్థలాలలో లేదా డ్రైన్లలో వేయకుండా మున్సిపల్ శానిటేషన్ వాహనాలకు అందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల నుంచి వచ్చే పారిశుద్ధ్య ఫిర్యాదులు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. దోమల నివారణ ఫాగింగ్,యాంటీ లార్వా చర్యలు సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. ప్రజలు సిబ్బంది అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే హాలియా పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.



# కోఆప్షన్ మెంబర్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన పాటి మాధవ రెడ్డి



చిట్యాల ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా, చిట్యాల మున్సిపాలిటీలో కో ఆప్షన్ పదవికి చిట్యాల రెండో వార్డుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాటి మాధవ రెడ్డి సోమవారం తన నామినేషన్ దాఖలు చేశారు. గతంలో చిట్యాల పంచాయతీ వార్డు సభ్యుడిగా, గత పుర పాలకవర్గంలోనూ ఆయన కో ఆప్షన్ సభ్యుడుగా కొనసాగారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీత, కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్, జేరిపోతుల సత్యనారాయణ, కోనేటి ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు వనామా వెంకటేశ్వర్లు, గుండెబోయిన సైదులు, రంగ వెంకటేశ్వర్లు, మెడిశెట్టి ఉమాశంకర్, బూరుగు కృష్ణయ్య, రేముడాల మధు, సిలివేరు శేఖర్, రావుల భాస్కర్ రెడ్డి, మెట్టు మనోహర్, కెనాల్ శ్రీను, నిస్సార్, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యం: చైర్ పర్సన్ పావని

చౌటుప్పల్ ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి )

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని మార్కండేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆమె వైస్



చైర్మన్ గోషిక వినయ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మగ్గంపై నిరంతరం శ్రమించే చేనేత కార్మికులకు కంటి సమస్యలు, కీళ్ల నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని, వాటిని ముందుగానే గుర్తించి చికిత్స అందించేందుకు ఇలాంటి శిబిరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి కార్మికుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓలు డా. యశోద, డా. సుమన్ కళ్యాణ్, డా.శ్రీనివాస్ రావు,, డా. కాటమరాజు, అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామస్తుల చిరకాల వాంఛ నెరవేరిన వేళ.....!





## చౌడమ్మ గుడి వద్ద మట్టి రోడ్డు నిర్మాణం

## లింగమంతుల స్వామి గుట్టకు సిసి రోడ్డు

మిర్యాలగూడ, ఏప్రిల్ 20,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో ఏళ్ల తరబడి గ్రామస్తుల చిరకాల వాంఛ అయిన చౌడమ్మ దేవాలయం వద్ద మట్టి రోడ్డు నిర్మాణం పనులను సోమవారం మండల నాయకుడు గుండు నరేందర్ గౌడ్ ప్రారంభించారు. గుడి వద్దకు వెళ్లేందుకు అనేక సంవత్సరాలుగా ఉన్న ఇబ్బందికర పరిస్థితులను తొలగించేందుకు అడిగిన వెంటనే మట్టి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, సహకరించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), కాంగ్రెస్ మండల నాయకుడు గుండు నరేందర్ గౌడ్ లకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిటికెల సుజాత జానయ్య, ఉపసర్పంచ్ మురళి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొంతగాని బిక్షం, యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తడకమళ్ల లో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం:- లింగమంతుల జాతర సందర్భంగా గుట్ట వరకు 68 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు నిర్మాణం పనులను సోమవారం సర్పంచ్ మేక సైదులు ప్రారంభించారు. త్వరలో జరగనున్న లింగమంతుల స్వామి జాతర లోపు సిసి రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుసుమ సుదర్శన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు చనగాని సైదులు, వార్డు సభ్యులు జక్కలి సత్యం, బత్తుల వెంకటరెడ్డి, ఎలిజర్ల సందీప్, నాగయ్య అంజి అంతిరెడ్డి జాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి కుండలో నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు

నాంపల్లి, ఏప్రిల్ ,20(ప్రజా జ్యోతి):మండలంలోని టిపి గౌరారం గ్రామంలో సోమవారం చలివేంద్రాన్ని స్థానిక సర్పంచ్ ప్రసన్న కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ గిరి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి కుండలో నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. సహజ సిద్ధంగా చల్లబడిన ఈ నీరు అలసటను త్వరగా తగ్గిస్తుంది. ఎండలు ముదురుతున్న వేళ మానవత్వంతో ఏర్పాటు చేసే ఈ చలివేంద్రాలు ఎందరో పేద ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో




గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు , యువకులు తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

హాలియా,ఏప్రిల్20(ప్రజా జ్యోతి)

రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు.సోమవారం కొత్తపల్లి సహకార సంఘ ఆధ్వర్యంలో రామడుగులో ఏర్పాటు చేసిన సన్న రకం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులకు అదనపు ప్రోత్సాహం అందించాలని సంకల్పంతో ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తునట్లు తెలిపారు.రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో అనుముల వ్యవసాయ వ్యవసాయ అధికారి భవాని,సెక్రటరీ రావుల సత్యం, రైతులు అయూబ్ ఖాన్,జానకి రాములు,మన్నే శంకర్,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# గోగులోనిబావిగూడెం వరకు బి టి రోడ్డు నిర్మించండి

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి గ్రామస్తుల వినతి

సంస్థాన్ నారాయణపురం,

ఏప్రిల్ 20, ( ప్రజాజ్యోతి ) : సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామ రహదారి నుంచి కిలోమీటర్ దూరంలో ఉన్న గోగులోని బావి గూడెం వరకు బీటీ రోడ్డున నిర్మించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామస్తులు కోరారు. సోమవారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. రోడ్డుతో పాటు వీధిలైట్లు గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించాలని కోరారు. వార్డు సభ్యుడు సుర్కంటి జనార్దన్ రెడ్డి తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# అన్నదాతకు అండగా కొనుగోలు కేంద్రాలు

## – దేవలమ్మ నాగారంలో ధాన్యం కేంద్రం ప్రారంభం

## మద్దతు ధరతోనే రైతులకు మేలు: ఉబ్బు వెంకటయ్య





**చౌటుప్పల్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి )**

: రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని చౌటుప్పల్ ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య సూచించారు. మండలంలోని దేవలమ్మ నాగారంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, స్థానిక సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ అనూప్ రెడ్డి లు పాల్గొని ధాన్యపు రాశులకు పూజలు నిర్వహించి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రామాల వారీగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర రైతులకు మేలు చేస్తుందని, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ గౌరి శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గన్నీ బ్యాగులు, రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ధాన్యంలో తేమ శాతం తగ్గించేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాణాల రామ్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు, రైతులు నాయకులు పాల్గొన్నారు.

# బైక్ దొంగల ఆటకట్టించిన కొండమల్లేపల్లి పోలీసులు

## ఒకరి అరెస్ట్..రెండు బైక్‌ల స్వాధీనం

## సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ రమేష్ ల చాకచక్యంపై ప్రశంసలు

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి):**

వరుస బైక్ దొంగతనాలతో కలవరపెడుతున్న కేటుగాళ్లపై కొండమల్లేపల్లి పోలీసులు ఉక్కుపాదం మోపారు. వేగవంతమైన దర్యాప్తుతో కేసును ఛేదించి ఒక నిందితుడిని అరెస్ట్ చేసి, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.ఈ నెల 9న స్థానికుడు నేనావత్ నరేష్ ఇంటి ముందు పార్క్ చేసిన యూనికార్న్ బైక్ దొంగతనానికి గురైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, సీఐ నవీన్ కుమార్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, క్షేత్రస్థాయి సమాచారంతో విచారణను వేగవంతం చేశారు.సోమవారం పెండ్లిపాకాల ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని ఎస్ఐ రమేష్ తన బృందంతో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు కనగల్ మండలానికి చెందిన మాదగోని ముఖేష్‌గా గుర్తించారు.తన సహచరుడితో కలిసి నార్కెట్‌పల్లి, దేవరకొండ, కొండమల్లేపల్లి ప్రాంతాల్లో నాలుగు బైక్ దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు.నిందితుడి వద్ద నుంచి రెండు బైక్‌లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో నిందితుడిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని పోలీసులు తెలిపారు.ప్రజల భద్రత దృష్ట్యా కీలక సూచనలు జారీ చేసిన పోలీసులు, ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే వారు ముందుగా పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. బైక్‌లను రోడ్లపై పార్కింగ్ చేయకుండా ఇంటి ఆవరణలోనే లాక్ చేసి ఉంచాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే 100కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ రమేష్, సిబ్బంది హేము, భాస్కర్,శేఖర్ లకు ఉన్నతాధికారులు అభినందించారు. పోలీసుల పనితీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



**హాలియా,ఏప్రిల్20(ప్రజా జ్యోతి)**

ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిది వరం లాంటిదని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా హాలియా పట్టణ కేంద్రంలోని అనన్య వెంచర్ లో 53 మంది లబ్ధిదారులకు రూ. 17.32 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటున్న పేదలు అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో సీఎం సహాయనిది ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. పేదలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ లు వెంకన్న యాదవ్, వసుమతి నరసింహ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆదాసు విక్రమ్,అన్నేపాక శ్రీనివాస్,చాపల సైదులు,దోరేపల్లి వెంకటేశ్వర్లు,షేక్ జలీల్, నాగార్జున,అంజద్ ఖాన్, దుబ్బా శివాజీ,అంబేద్కర్, మద్దిమడుగు మార్కు చింతకాయల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# 5 కేంద్రాల్లో ప్రారంభమైన ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 20,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలో ఐదు కేంద్రాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. టెన్త్ పరీక్షల కోసం రెండు, ఇంటర్ పరీక్షల కోసం మూడు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ ధర్మనాయక్ తెలిపారు. మొదటి రోజు ఓపెన్ ఎస్ఎస్సి పరీక్షకు 412 మందికి గాను 352 హాజరుకాగా, ఇంతవరకు సంబంధించి 494 మందికి గాను 437 మంది హాజరయ్యారని, అన్ని కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎం ఇ ఓ తెలిపారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,
ఏప్రిల్ 20, ( ప్రజాజ్యోతి) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేకు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల కోసమే పుట్టిన పార్టీ అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పేదలకు అనేక సంస్కరణాలు చేపట్టాడన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. తెలుగు జాతి ఉన్నంతవరకు చంద్రబాబు నాయుడు చేసిన పనులు గుర్తుంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల్ రెడ్డి, నాయకులు గుమ్మడి అంజిరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు అవ్వారి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కాటేపల్లి వెంకటేశం గౌడ్, నాయకులు బొడ్డుపల్లి అంజయ్య, వావిళ్ళ సత్తయ్య, రేణుక, ముత్యాల బిక్షపతి, మోగుదాల రాములు, నీళ్ల జంగయ్య, బొల్లేపల్లి భగవంతు, జనార్దన్ రెడ్డి, అనుముల చెన్నయ్య, ముత్యాల నరసింహ, మేకల వెంకటేశం, నీళ్ల జంగయ్య పాల్గొన్నారు.



# ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి .. డాక్టర్ హైమావతి



**ఆలేరు ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి**

ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఆలేరు ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర శారాజిపేట డాక్టర్ హైమావతి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మున్నూరు కాపు సంఘం కొలనుపాక రోడ్డు లో ఆరోగ్య క్యాంపు ఏర్పాటు చేసి ఈ సందర్భంగా పేషెంట్లకు ఎక్స్రే చేశారు. తెమడ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి డాక్టర్ సరిత, యాకయ్య, మరియమ్మ, నటేష్ ,జ్యోతి సూపర్వైజర్లు ఏఎన్ఎం సత్యవతి, సువర్ణమ్మ విజయలక్ష్మి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# టీఎస్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు నాంపల్లి కి అర్హత లేదా..!

**నాంపల్లి, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)**



:తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ని మండలం కేంద్రంలో ఏర్పాటు చేయలని మండల బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి కోన్ రెడ్డి ఏడుకొండలు డిమాండ్ చేశారు. ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఒకే దగ్గర నాణ్యమైన విద్య అందడంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకి లబ్ధి చేకూరుతుందని అన్నారు. నియోజకవర్గంలో మారుమూల వెనుకబడిన మండలంగా వున్న నాంపల్లి మండల కేంద్రంలో ఈ స్కూల్ ఏర్పాటు చేసినట్లయితే బడుగు బలహీన పేద విద్యార్థుల భవిష్యత్తుకు దోహద పడుతుందని తెలిపారు. నాంపల్లి మండలం వెనకబడ్డ మండలం కాదు.. వెనక పడవేస్తున్న మండలం అని అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం

### – కళాశాల ప్రిన్సిపాల్ డా. కే. శ్రీలత

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)



మండలంలోని దేశముఖీ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కే. శ్రీలత తెలిపారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఏప్రిల్ 20 నుంచి 30 వరకు కళాశాలలో నేరుగా దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు.

ఎంపిక ప్రక్రియ మే 1 నుంచి 6 వరకు శారీరక, వైద్య, రాత పరీక్షలు మరియు ఇంటర్వ్యూ ద్వారా నిర్వహించబడుతుందని, మెరిట్ ఆధారంగా తుది జాబితా ప్రకటించబడుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణ/హాజరైన, నిర్దేశిత ఆదాయ పరిమితి లోపల ఉన్న మహిళా అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు.

కళాశాలలో డిగ్రీతో పాటు ఆర్మీ ట్రైనింగ్, ఎన్.సి.సి, ఎన్. ఎస్, యూపీఎస్సి, కోచింగ్ వంటి ప్రత్యేక శిక్షణలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని లేదా 8184813121, 7995010687 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్

**భువనగిరి ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి న్యూస్)**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన 55 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి, తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. అర్జీల విభాగాల వారీగా పరిశీలిస్తే, రెవెన్యూ శాఖకు 40, మున్సిపాలిటీకి 5, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు 2, జిల్లా పంచాయతీకి 2, జిల్లా విద్యాశాఖకు 2, కోఆపరేటివ్, ఎస్సీ కార్పొరేషన్, చేనేత, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శాఖలకు ఒక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాజాపేట లో బిజెపి ఆధ్వర్యంలో నిరసన.......

**దిష్టిబొమ్మల దగ్ధం యత్నాన్ని అడ్డుకున్న పోలీసులు....**



రాజాపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి ) పార్లమెంటులో మహిళా బిల్లులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ మిత్రపక్షాలు చేసిన ఓటింగ్ ను వ్యతిరేకిస్తూ సోమవారం సాయంత్రం రాజాపేట మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ ఇతర పార్టీలను విమర్శిస్తూ నినాదాలు చేశారు. రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ దిష్టిబొమ్మల దగ్ధం యత్నాన్ని ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్, ఇండియా కూటమి మహిళా బిల్లుకు వ్యతికంగా ఓటు వేసి చారిత్రాత్మక తప్పు చేయడం జరిగిందని, మహిళల హక్కును దెబ్బతీయడమే కాకుండా వారు వేసిన ఓటు మహిళలకు గుండెల్లో పొడిచిన కత్తి పోటు లాంటిదని ఈ ద్రోహం మహిళలు ఎప్పుడు మర్చిపోరని ప్రతి ఎన్నికల్లో బుద్ధి చెబుతారని కాంగ్రెస్, ఇండియా కుటమి నాటకాలు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల రమేష్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బూర్గు మౌనిక, జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ బూర్గు రాణి మాజీ జెడ్పిటిసి దాచేపల్లి రాజు, మాజీ మండల అధ్యక్షులు గాయత్రి బాల్రెడ్డి, పుట్ట వీరయ్య పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శంకర్,మెండు భగవాన్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, బూరు శేఖర్ రెడ్డి, మార్కశివ,బర్మా శ్రీశైలం, బొంగొని నర్సిములు,చాపురం శ్రీశైలం, చిగుళ్ల బీరయ్య, బిర్రు సురేష్, సంఘం వేణు,బండి సిద్ధులు, చిన్నం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# చల్లూరులో అక్రమ క్రషర్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు

**రాజాపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి )**

రాజాపేట మండలంలోని చల్లూరు గుట్టల్లో 322 సర్వే నెంబర్లలో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ తో పాటు ప్రభుత్వ భూమిని సంరక్షించి అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సట్టు తిరుమలేష్, కర్రె వెంకటయ్య తో పాటు నియోజకవర్గ నాయకులు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండానే అధికార దాహంతో కొంతమంది నాయకులు పకృతి సంపదని కొల్లగొడుతూ కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. రేయింబవళ్లు అక్రమ బ్లాస్టింగ్ పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్న చప్పుళ్ళకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని గుప్పు గుప్పుమని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ మైనింగ్ దందా వెనక ఇంత పెద్దోళ్ళు ఉన్న



ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలించి కోట్ల రూపాయల సొమ్ము చేసుకున్నారని, ఈ విషయంపై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మాజీ జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, నాయకులు గుంటి కృష్ణ, ఎర్ర గోగుల జస్వంత్, నాగిర్తి గోపిరెడ్డి బొంగోని ఉప్పలయ్య గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, గోపగాని రామిండ్ల నరేందర్, యమ్మ భాస్కర్, ఎడ్ల నరేష్ రెడ్డి, చెరుకు కనకయ్య, సోమలింగం గుప్తా, మేక వెంకటేశ్వర్ రెడ్డి, పులి చంద్రమౌళి, వరుణ్ రమేష్, యమ్మ ఎల్లయ్య, తుంగ అక్షయ్ కుమార్, తుంగ వేణు, జాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పారిశుద్ధం భోజనం నాణ్యత పై ప్రత్యేక దృష్టి:అదనపు కలెక్టర్ భాస్కరరావు

భువనగిరి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి న్యూస్):

పాఠశాలల్లో పారిశుద్ధ్యం మరియు విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సూచించారు. 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా సోమవారం





భువనగిరి కేంద్రంలోని కేజీబీవి బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. కార్యక్రమం తొలి రోజు భాగంగా సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల వంటగదులు, పరిసరాలు, పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఆహార నాణ్యతను ఆయన సమీక్షించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా చూడాలని సూచించారు. వంటకు ఉపయోగించే పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సరుకులు నాణ్యమైనవిగా ఉండేలా నిర్ధారించుకోవాలని తెలిపారు. అలాగే పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.
అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యా ప్రమాణాలను పెంపొందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముక్తాపూర్ పాఠశాలలో చిల్డ్రన్స్ పార్క్ ప్రారంభం

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)

మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ ఆంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యలో నాణ్యత ఎక్కువగా ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలల నుంచే అధికారులు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు ఎక్కువగా తయారవుతున్నారని తెలిపారు. అనంతరం దాతలు నార్లకంటి రాంరెడ్డి, బండారు శేఖర్ రెడ్డి, సన్న నర్సింహ, బండారు ప్రకాష్ రెడ్డి, ఇటమోని నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్‌ను కమిషనర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు



శ్రీరామ్ మంజుల లింగస్వామి యాదవ్, కొండమడుగు ఏల్లస్వామి పాల్గొని, ముక్తాపూర్ పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లు పెంచడాన్ని లక్ష్యంగా తీసుకుంటామని, పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ మధుబాబు, చైర్మన్ యాదమ్మ, పేరెంట్ కమిటీ అధ్యక్షులు హర్షిత, రేణుక, పద్మ, కరుణ, మహేష్, లింగస్వామి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత చంద్రబాబు నాయుడు : మునుకుంట్ల వెంకటేష్ గౌడ్

దండు మల్కాపురంలో ఘనంగా జన్మదిన వేడుకలు

చౌటుప్పల్, ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి ): విజన్ ఉన్న నాయకుడితోనే సమాజానికి వెలుగు వస్తుందని, అపర చాణక్యుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడే అభివృద్ధికి అసలైన నిదర్శనమని టీడీపీ నాయకుడు మునుకుంట్ల వెంకటేష్ గౌడ్ కొనియాడారు. సోమవారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో వెంకటేష్ గౌడ్ భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 'జై బాబు.. జై జై బాబు' అంటూ పార్టీ శ్రేణులు చేసిన నినాదాలతో దండు మల్కాపురం పురవీధులు హోరెత్తాయి. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ రాజకీయాల్లోనే చంద్రబాబు ఒక ధ్రువతార అని పేర్కొన్నారు. ఆయన పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోయిందని గుర్తుచేశారు. ముఖ్యంగా సాంకేతికతను సామాన్యుడికి చేరువ చేయడంలోనూ, మౌలిక వసతుల కల్పనలోనూ ఆయన చేసిన కృషి అమోఘమన్నారు. యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని, భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేసి పార్టీ బలోపేతానికి నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం కాజేస్తున్నారని ఫిర్యాదు..

రాజాపేట. ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి )రాజాపేట మండలంలోని చల్లూరు గ్రామంలో రేషన్ డీలర్ అన్నపూర్ణ కార్డు కింద రావాల్సిన 35 కిలోలకు బదులు 24 కిలోలు ఇస్తూ మిగతాది కాచేస్తున్నారని తసిల్దార్ కు, జిల్లా సివిల్ సప్లై అధికారులకు బాధితుడు ఫిర్యాదు చేసినట్లు సోమవారం తెలిపారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం చల్లూరు కు చెందిన బడే నరసింహారావు కు 2023 నుండి అన్నపూర్ణ రేషన్ కార్డు ఉండగా ప్రతినెల 24 కిలోలు రేషన్ బియ్యం మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ఇటీవల హైదరాబాదులో నరసింహారావు కుమారుడు బడే రాకేష్ కుమార్ రేషన్ బియ్యం తీసుకోగా అక్కడ 35 కిలోలు ఇచ్చారని ఇప్పుడు మూడు నెలలు కలిపి చల్లూరు లో రేషన్ తీసుకోగా 72 పిల్లలు మాత్రమే ఇచ్చారని ఇదేమిటని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేసి న్యాయం చేయాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# జాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.

దళారులను నమ్మి మోసపోవద్దు

రాజాపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి )దళారులను నమ్మి ఆరుగాలం శ్రమించి పండించిన పంటను విక్రయించి మోసపోవద్దని సర్పంచి గంధ మల్ల నవనీత నర్సింలు కోరారు. సోమవారం జాల గ్రామంలో ఐకెపి పిసిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంధమాల నవనీత నర్సింలు ఉపసర్పంచ్ కొల్లూరు లావణ్య కరుణాకర్, ఏఈవో భవ్యత, ఏపీఎం మురారి ఉమేష్ ఠాకూర్ ధర్మేంద్ర సింగ్ కాయతి బాల్ రెడ్డి కొండం ధనమ్మ దొమ్మాట లక్ష్మి బత్తుల బాలయ్య భాగ్యమ్మ సునీత తదితరులు పాల్గొన్నారు..

# అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

రాజాపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి )రాజాపేట సెక్టార్ పరిధిలోని రాజపేట మండల కేంద్రంలోని 4 అంగన్వాడి కేంద్రాలు కలిసి అంగన్వాడి కేంద్రం -1 సెంటర్ లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ ఉపసర్పంచ్ నెమిల కేదారి హాజరయ్యారు. అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే. నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని చెప్పారు పిల్లలను మరిన్ని మంచి ఆక్టివిటీస్ చేసి పిల్లల్ని మరింత తీర్చిదిద్ది ప్రోత్సహించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచనలు ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఉమా, దివ్యాంగుల టీచర్ సంధ్య, ఉప్పల స్వప్న, నాగార్జున, అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మి, పార్వతి, భారతి, చంద్రకళ, తల్లులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సెలవుల్లో కొత్తగా నేర్చుకుందాం రండి






**కళారంగంపై అవగాహన**

**పుస్తకాలకే పరిమితం కాకండ కళల్లోనూ రాణించండి**

**- వేసవి శిక్షణ శిబిరాన్ని సద్విని యోగం చేసుకోండి**

**ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శేషు**

**నాగార్జునసాగర్,ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి**

వేసవి సెలవులంటే కేవలం ఆటపాటలే కాదు,కొత్త విషయాలను నేర్చుకునే అద్భుత అవకాశం కూడా విద్యార్థుల్లో ఉన్న కళాను వెలికితీసి,వారి సృజనాత్మకతను ప్రపంచానికి పరిచయం చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేశారు,విద్యాశాఖ పర్యవేక్షణలో జరిగే వేసవి తరగతులను పైలాన్ ప్రభుత్వ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శేషు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారు,ఈ నెల 27 నుంచి జూన్ 5 వరకు ఉదయం 8:00 నుంచి11:00 వరకు జరిగే ఈ శిక్షణా తరగతులు హిల్ కాలనీ జిల్లా బాలభవన్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు,ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శేషు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు లలిత కళల్లోనూ నైపుణ్యత పొందాలని ఆకాంక్షించారు. కళలు మనిషికి ఏకాగ్రతను,క్రమశిక్షణను అలవరుస్తాయని ఆయన గుర్తుచేశారు.సెల్ ఫోన్ల యుగంలో పిల్లలు ప్రపంచానికి,కళలకు దూరమవుతున్నారు.వారిని తిరిగి సృజనాత్మక పథంలో నడిపించడమే ఈ శిబిరం లక్ష్యం.ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఆయన పేర్కొన్నారు, మరిన్ని వివరాల కోసం ఈ క్రింది ఫోన్ నంబర్లలో సంప్రదించవచు,9490627210, 9440245905,అని తెలిపారు.

## సుంకిశాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నాంపల్లి,ఏప్రిల్,20(ప్రజాజ్యోతి)**



:మండలంలోని సుంకిశాలలో నూతనంగా ఏర్పడిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకెపి ఆధ్వర్యంలో సోమవారము జిల్లా కాంగ్రెస్ నాయకులు, బండ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ రూప విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్రం అనుసంధానంగా ఉన్న గ్రామాల ప్రజలు సర్పంచ్ లతో కలిసి మాట్లాడారు. గతంలో నాంపల్లికి వెళ్లాలంటే 15 కిలోమీటర్లు వెళ్లాలి. ట్రాక్టర్ కిరాయిలు రూ. 3000 ఖర్చయ్యేది. ఉదయం సద్ది తీసుకుని సాయంత్రం తిరిగి రావలసి వచ్చేది. ఈ సెంటర్తో మన ఊర్లో ఉన్నట్టుగా బావి దగ్గరకి పోయి వచ్చినట్లుందని ప్రజలు సంతోషంగా వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. దళారులకు తక్కువ ధరలకు అమ్మి నష్టపోకుండా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేవతపల్లి, ముష్టిపల్లి, పగిడిపల్లి, బండ తిమ్మాపురం, సుంకిశాల, ఫకీర్ పూర్, రేవల్లి గ్రామాల నుండి రోడ్లు సెంటర్కు వస్తున్నాయి. ఈ కార్యక్రమంలో సుంకిశాల సర్పంచ్ కలకొండ దుర్గాప్రసాద్, ముష్టిపల్లి సర్పంచ్ జక్కుల మంజుల, మల్లేష్, విష్ణుమూర్తి, రిషి వర్ధన్ రెడ్డి, అశోక్, వెంకటయ్య, కోటి నరసింహ, పరశురాం, నగేష్, శ్రీను, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయం అందించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత

**పోలీస్ గ్రీవెన్స్ డే లో బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి..**

**ప్రతి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం..**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్**

**నల్గొండ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)**



నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ దే కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 28 మంది బాధితులు తమ సమస్యలను ఎస్పి కి వివరించారు. ప్రతి పిటిషన్ను జాగ్రత్తగా విన్న జిల్లా ఎస్పి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా, చట్టపరమైన విధానాల ప్రకారం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. ప్రజలకు న్యాయం అందించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా పోలీసు అధికారులకు తెలియజేయడానికి గ్రీవెన్స్ డే ఒక మంచి వేదికగా పనిచేస్తుందని తెలిపారు. ప్రతి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## సెక్రటరీకి షోకాస్ నోటీసు జారి

రాజాపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలం బొందుగుల గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు కు సోమవారం ఎంపీవో ఆవుల కిషన్ సంజాయిషీ కోరుతూ షోకాజు నోటీసు జారీ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల కోసం కార్యాలయం ఎదుట ఈ నెల 18వ తేదీన నిరసన తెలిపిన విషయం వార్త దినపత్రికలో ప్రచురితం కాగా స్పందించిన ఎంపీఓ షోకాజ్ నోటీసు జారీ చేశారు.

## ఆర్టీసీ జె ఏ సి ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్లు రిలీజ్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 20,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ ఆర్టీసీ డిపో సోమవారం ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకుడు తన్నీరు పాండురంగయ్య సారథ్యంలో సమ్మె సన్నాహక వాల్ పోస్టర్లు విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ జేఏసీ చైర్మన్ ఏ నరసింహ, జేఏసీ కన్వీనర్ సోమయ్య, వైస్ చైర్మన్ వెంగల్ రెడ్డి, మిర్యాలగూడ జేఏసీ ఇన్చార్జి చంద్రశేఖర్,ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ జిల్లా నాయకులు డి . వి . రత్నం, జిల్లా నాయకుడు జి శ్రీనివాస్, ట్రెజరీ కోటయ్య, పివి రావు రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, జ్యోతి, సుజాత, కొండలు రమేష్, శ్రీనివాస్,అశోక్, బాలు నాయక్, తివారీ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా బసవేశ్వర జయంతి ఘనంగా నిర్వహణ

**భువనగిరి ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి న్యూస్)**

అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం, న్యాయం, ధర్మం వంటి మహోన్నత విలువలను ప్రచారం చేసిన మహనీయుడు మహాత్మా బసవేశ్వరుడు అని, ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ



సందర్భంగా అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కార్యదర్శులు, అధ్యక్షులు తదితరులు కూడా బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాహితీ, గౌడ కమ్యూనిటీ సభ్యులు, ఇతర కుల సంఘాల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పునర్వికకు పునర్జన్మ

## నూరేళ్లు జీవించు చిట్టితల్లీ

## ఖరీదైన ఇంజక్షన్‌కు లోకేశ్ సాయం

**అమరావతి,**

అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ టైప్-1) వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్విక అనే చిన్నారికి శనివారం వైద్యులు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ చేసినట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ మేరకు తాను ఇచ్చిన హామీ నెరవేరిందంటూ 'ఎక్స్'లో ఆయన పోస్టు పెట్టారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఈ చిన్నారికి ఇంజెక్షన్ కోసం రూ.16 కోట్లు అవసరమైన విషయం తెలిసిందే. దాతలు స్పందించి రూ.10 కోట్లు మేర సమకూర్చగా.. చిన్నారి తల్లిదండ్రులు 'ఎక్స్'లో చేసిన అభ్యర్థనకు స్పందించిన మంత్రి నారా లోకేశ్ . మిగతా రూ.6 కోట్లు సమకూర్చడం తన బాధ్యత అని ఆ కుటుంబానికి ఫిబ్రవరిలో హామీ ఇచ్చారు. ఈ మేరకు విదేశాల నుంచి జోల్ జెన్ స్మా ఇంజెక్షన్‌ను లోకేశ్ తెప్పించగా.. ఆయన సమక్షంలోనే హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో వైద్యులు శనివారం పునర్వికకు ఇంజెక్షన్ చేశారు. ఈ నేపథ్యంలో 'నా హామీ నెరవేరింది. పునర్వికకు ఈ రోజు ఇంజెక్షన్ చేశారు. నూరేళ్లు జీవించు చిట్టి తల్లీ' అని పేర్కొంటూ లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. తమకు అండగా నిలిచి, తమ పాప ప్రాణాల్ని కాపాడేందుకు సాయం చేసిన మంత్రి లోకేశ్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల సోషల్ మీడియాలో పునర్వికను బతికించాలని డొనేషన్స్ పేరుతో మహా యజ్ఞమే జరిగింది. ఎట్టకేలకు ప్రభుత్వం సైతం దిగి వచ్చింది. సోషల్ మీడియాలో వచ్చిన డోనేషన్‌తో పాటు ప్రభుత్వం సహాయం చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ ముందుకు వచ్చారు. ఇంజక్షన్ అమెరికా నుంచి హైదరాబాద్ తెప్పించడానికి సాయం చేశారు. రూ. 16 కోట్లలో రూ. 10 కోట్ల విరాళాలు సేకరించగా.. మిగిలిన రూ.6 కోట్లు సమీకరించారు. పుర్విక భవిష్యత్తుకు సైతం హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగలి సురేశ్‌కుమార్, పుష్పావతి దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె పునర్వికశ్రీ 2025 మే 12న జన్మించింది. పునర్విక ఆరు నెలలైన తన శరీరాన్ని కదిలించలేక పోయింది. దీంతో కంగారు పడిన పేరెంట్స్ సమీప కర్నూలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. ఆ డాక్టర్ల సిఫార్స్ మేరకు హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ హాస్పటల్‌కు తీసుకెళ్లారు.. చిన్నారిని పరిస్థితి, రిపోర్ట్స్‌ను పూర్తిగా పరిశీలించిన వైద్యులు అరుదైన సమస్యను గుర్తించారు. స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే జన్యుపరమైన సమస్య ఉందని స్పష్టం చేశారు. అది వెన్నెముకలోని నరాల కణాలను దెబ్బతీసే ఒక జన్యుపరమైన వ్యాధి. ఇది కండరాల బలహీనత, క్షీణతకు దారితీస్తుంది. ఈ వ్యాధి వల్ల నడక, శ్వాస, మింగడం, కదలికలు కష్టమవుతాయి. ఇది తరచుగా పిల్లలలో కనిపిస్తుంది. దీనికి న్యూసిన్సెన్, జో÷-జలెన్స్మా, రిస్డిఎ÷-లామ్ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. అయితే.. ఒక్క ఇంజెక్షన్ విలువ రూ. 16 కోట్లు ఉంటుంది. ఆ ఇంజెక్షన్ ద్వారా పునర్విక బతుకుతుందట. ఇక ఆ పాప బతకాలంటే రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ అవసరమని ఓ ఇస్టాగ్రామ్ కంటెంట్ క్రియేటర్ గతంలో ఓ వీడియో రిలీజ్ చేశాడు. దీంతో తెలుగు యువత ఒక్కసారిగా ముందుకు వచ్చింది. ప్రభుత్వం సైతం స్పందించడంతో పునర్విక ప్రాణం నిలబడింది.

# పులి బయటకు వస్తే..ఎన్ని మేకలన మింగిందో చెబుతాం

**హైదరాబాద్,**

పులి బయటకు వస్తే సంగతి చెబుతామని పరోక్షంగా కెసిఆర్ ను ఉద్దేశించి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. పులి ఎన్ని మేకలు తిన్నదో చెబుతామని.. పులి ఎన్ని ఆవులను మింగిందో చెబుతామని పేర్కొన్నారు. పులి ఆసరా తీసుకొని ఎన్ని పిల్లులు లాభపడ్డాయో బయటపెడుతామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాలలో పాల్గొననున్న మీటింగ్‌పై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పులి ఏం చేసిందో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి)**

:మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ లలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లాలో సూర్యాపేట, కోదాడ, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం క్వింటా రూ.2400 మద్దతు ధర కల్పిస్తుందని, మార్కెట్ లలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో పంటను అమ్మి మద్దతు ధర పొందాలన్నారు.

**బయట నుండి ధాన్యం రాకుండా పటిష్ట భద్రత.**

ఇతర రాష్ట్రాల నుండి జిల్లాకు ధాన్యం రాకుండా బార్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు.పోలీస్, సివిల్ సప్లయ్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా పని చేస్తూ బయట నుండి ధాన్యం రాకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి అందిస్తున్న బోనస్ తెలంగాణ రైతులు పొందేలా బయట నుండి ధాన్యం రాకుండా ఆదేశాలు జారీ చేశామని, ధాన్యం వస్తున్నట్లు సమాచారం అందిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లాలో 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, దాదాపు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.జిల్లా, మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలలో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**రైతులకు రూ.5కే నాణ్యమైన భోజనం....**

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో రైతుల కోసం రూ.5లకే భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్ సౌజన్యంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూ.5కు అన్నపూర్ణ భోజనాన్ని ప్రారంభించి రైతులకు స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దూరం నుండి పంటను అమ్ముకునేందుకు వస్తున్న రైతులకు మంచి క్వాలిటీ భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సీజన్ సమయంలో భోజనంతో పాటు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టిఫిన్ ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ బాలకృష్ణ, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎంఓ నాగేశ్వర శర్మ, డిసిఓ ప్రవీణ్, ఎఎంసి డైరెక్టర్స్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

